క్లుప్తంగా

మూడవ రోజు నామినేషన్లు నిల్

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మూడవ రోజు శనివారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. మొదటి రోజు 5, రెండవ రోజు 2 కలిపి ఇప్పటికి మొత్తం 7 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో తెలిపారు. ఏఆర్వో, పేట తహసీల్దార్ జి.శేషగిరి, ఎలక్షన్ సిబ్బంది శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క నామినేషన్ దాఖలు

నందిగామ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శనివారం ఒక నామినేషన్ మాత్రమే దాఖలు చేశారని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ రవీంద్రరావు తెలిపారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరపున నందిగామ పట్టణానికి చెందిన బెజవాడ గోపి అనే యువకుడు నామినేషన్ దాఖలు చేశారు. సెలవు దినం నేపథ్యంలో ఆదివారం నామినేషన్ల స్వీకరణ ఉండదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. తిరిగి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

అనవసర వివాదాలకు పోవద్దు

-ఏసీపీ రవికిరణ్



చందర్లపాడు(నందిగామ): ఎన్నికల సమయంలో అనవసరంగా వివాదాలకు పోయి ఇబ్బందులు పడవద్దని ఏసీపీ బి.రవి కిరణ్ సూచించారు. చందర్లపాడులో శనివారం రాత్రి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలలో ధైర్యాన్ని నింపేందుకు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో వివాదాలకు పోతే ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని, దానిని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగాతమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు ఎస్ఐ ధర్మరాజు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



కంచికచర్ల ఫైర్ స్టేషన్ వద్ద మహిళలకు జాగ్రత్తలు వివరిస్తున్న ఫైర్ సిబ్బంది


కంచికచర్ల: అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పాటించాలని ఫైర్ అధికారి టీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఫైర్‌స్టేషన్ వద్ద అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. మహిళలకు అవగాహన కల్పించి, కరపత్రాలను పంచిపెట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో తడిలేకుండా చూడాలన్నారు. వంట గదిలో గ్యాస్ లీకయితే ముందుగా కిటికీలు తెరిచి ఉంచాలన్నారు. వేసవికాలంలో వరిగడ్డికి ఆకతాయిలు నిప్పంటించే ప్రమాదం ఉందని పశుపోషకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైసవి కాలం ఎల్ల వేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. బయట వ్యక్తులు ఆ ప్రాంతంలో సంచరిస్తే పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. బస్సు ప్రయాణించే సమయంలో టైర్ల రాపిడి వల్ల కూడా మంటలు వస్తుంటాయన్నారు. బస్సు కిటికీల ద్వారా బయటకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది బీ శ్రీను, ఎస్‌కే తాజుద్దీన్, బీ సంజీవ్ వర్మ, షేక్ సుభానీ, శ్రీనివాసరావు, జీ రాజశేఖర్, బీ జీవన్, ఎం.అశోక్ పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

ఆగిరిపల్లి: బాలలపై లైంగిక వేధింపులు, సైబర్ నేరాలపై బాలల ఆశ్రమ సిబ్బందితోపాటు పౌరులందరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడ వాసవ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కె.విజయ అన్నారు. మండలంలో శనివారం తోటపల్లి హీల్ సంస్థలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాలికలను అసందర్భంగా తాకడం, సైగలు చేయడం, అశ్లీల పదాలను ప్రయోగించడం, శారీరక హింసకు గురిచేయడం, బాల్య వివాహాలు వంటి నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. సైబర్ సంబంధిత నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

- రేపటి నుంచి ప్రారంభం
- 27వ తేదీ వరకు నిర్వహణ



ముస్తాబైన ఆలయం



వెంకటేశ్వర స్వామి

తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 22 నుంచి 27 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అందుకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రానుండటంతో అధికారులు భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆలయం వద్ద చలువ పందిళ్లు, తాగునీరు, ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ, ప్రసాదాల ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద పారిశుధ్య పనులకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆరు రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అర్చకులు, వేద పండితుల సూచనల మేరకు అధికారులు అన్ని వసతులు సమకూర్చారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నారు.

కల్యాణ ఉత్సవాలు ఇలా...

22న అంకురారోపణ (స్వామి వారిని పెండ్లి కుమారుని చేయట), దీక్షా స్వాముల ఇరుముడి సమర్పణ, 23న రాత్రి తొమ్మిది గంటలకు స్వామి వారి కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం, 24న రాత్రి రథోత్సవం, 25న హోమం, బలిహరణ, సప్త కలశస్నాపనం, 26న వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, 27న పవళింపు సేవ, అశ్వావాహనోత్సవం, ఉత్సవాలు ముగియనున్నాయి. చివరి రోజు మహిళా భక్తులకు కుంకుమ భరిణలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఆలయానికి చేరుకొనే మార్గాలు..

జగ్గయ్యపేట నుంచి చిల్లకల్లు మీదుగా తిరుమలగిరికి బస్సు, ఆటో సౌకర్యం ఉంది. 24 గంటల పాటు ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. అంతే కాకుండా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.



ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేశాం. కల్యాణ వేదికపై అర్చకులు, అన్నిశాఖల అధికారులకు మాత్రమే అనుమతి. వీఐపీ పాస్‌లు కూడా రద్దు. తాగునీటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. అంతే కాకుండా మజ్జిగతో పాటు దాతల సహాయంతో కూలర్‌లు ఏర్పాటు చేశాం.

–నూతక్కి వెంకట సాంబశివరావు, ఆలయ ఇన్‌ఛార్జ్ ఈవో

నామినేషన్ ఘట్టాన్ని విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ అరుణకుమార్
- ఈనెల 24న నామినేషన్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నందిగామ పట్టణ, మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అరుణకుమార్ మాట్లాడుతూ ఈనెల 24న ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయాల్సి ఉందన్నారు. పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లాలన్నారు. నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, శాసనసభ్యునిగా డాక్టర్ జగన్ మోహనరావు విజయం ఖాయమని చెప్పారు. పార్టీ రాష్ట్ర నాయకుడు కోవెలమూడి వెంకట నారాయణ, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మంచాల చంద్రశేఖర్, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, రామిరెడ్డి సీతయ్య, ఆకుల రంగా, సూరా కొండ, చిలుకూరి బుచ్చిరెడ్డి, చిరుమామిళ్ల భుజంగరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

24న వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉదయభాను నామినేషన్



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఈనెల ఈనెల 24వ తేదీన ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయభాను మాట్లాడుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు తమ గృహం నుంచి భారీ ర్యాలీ మొదలవుతుందన్నారు. ముక్త్యాల సెంటర్, బంగారుకొట్ల సెంటర్, బలుసుపాడు సెంటర్, రాజీవ్‌చౌక్, కోదాడ రోడ్, డాక్టర్స్ రోడ్, సీతారామపురం, కమలా సెంటర్ మీదుగా ప్రధాన రహదారులు, మున్సిపల్ కార్యాలయం సెంటర్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. అనంతరం అదే సెంటర్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుంది. 25 వేల మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల కన్వీనర్లు, సభ్యులు, మహిళలు, యువకులు, రైతులు, అభిమానులు, సానుభూతిపరులు హాజరు కానున్నారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే రోజునే వైఎస్సార్ సీపీ విజయం మరొకసారి తథ్యం అనేలా పెద్ద సంఖ్యలో హాజరయి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారు

తాటిగుమ్మి(వీరులపాడు): మండలంలోని తాటిగుమ్మి గ్రామంలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహోత్సవాలలో భాగంగా శనివారం ఆలయ అర్చకులు ప్రదీప్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, సహస్రనామార్చన, మహానివేదన, విశ్వక్సేనారాధనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బెజవాడ నారపరెడ్డి, ఝాన్సి, ఆలయ చైర్మన్ కొండపురెడ్డి వెంకటరామిరెడ్డి, కరుణలు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు స్వామి వారి శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళ్యాణోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కల్యాణం అనంతరం మూడు వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన గాయం శ్రీకాంత్ రెడ్డి, రాధాలత దంపతులు రూ.25 వేలు, తాటిగుమ్మి గ్రామానికి చెందిన డాకా రవీందర్ రెడ్డి, వనజా దంపతులు రూ.25 వేలు విరాళమందించారని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

మండల అభివృద్ధికి కృషి చేశాం

ఎంపీపీ మలక్‌బషీర్



మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ మలక్‌బషీర్

కంచికచర్ల : అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేశామని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ మేరకు ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీరు సరఫరా కోసం పైప్‌లైన్లు వేయించామన్నారు. వైస్ ఎంపీపీ బండి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మండల వ్యవసాయ అధికారి కే విజయకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయం సాగుకు అవసరమైన మెళుకువలు, సబ్సిడీ ధరలకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేశామన్నారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మధురిమ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో కాన్పులు చేయటం జరుగుతుందని గర్భిణిలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. సమావేశంలో డీఎల్‌పీఓ బొజ్జగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ

రెడ్డిగూడెం: కృష్ణా మిల్క్ యూనియన్‌లో పాలు పోసి యూనియన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణా మిల్క్ యూనియన్ బోర్డు డైరెక్టర్ ఉయ్యూరు అంజిరెడ్డి అన్నారు. కొత్తరెడ్డిగూడెం పాల కేంద్రంలో పాలు పోసిన రైతులకు కృష్ణా మిల్క్ యూనియన్ మూడో విడత రూ. 3,30,033ల బోనస్‌ను శనివారం పంపిణీ చేశారు. కొత్తరెడ్డిగూడెం పాల సంఘం డైరెక్టర్లు ఎ. జమలారెడ్డి, డి. శ్రీనివాసరెడ్డి, టి. బాబురెడ్డి, జి. నరసింహరెడ్డి, జి. వాణి తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా



మోగులూరు(కంచికచర్ల): మండలంలోని మోగులూరు సచివాలయం పరిధిలో 32 మంది వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు వారి రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి వనితకు శనివారం అందజేశారు. పలువురు వలంటీర్ల మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే అవకాశం దమకే దక్కటం తమ అదృష్టమన్నారు. నిస్వార్ధంగా పేదలందరికీ సేవలందిస్తున్న తమపై లేనిపోని అపోహలు చేయటం బాధాకరమన్నారు. వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)ల విజయానికి తామంతా కృషి చేస్తామని వలంటీర్లు పేర్కొన్నారు.

ప్రారంభమైన సత్యమ్మ తల్లి జాతర



నందిగామ: మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసియున్న సత్యమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏటా చైత్ర మాసంలో ఐదు రోజుల పాటు జరిపే జాతర కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారికి పంచామృతాభిషేకాలతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే మంగళ వాయిద్యాలతో సుప్రభాత సేవ, మహా గణపతి పూజ, పుణ్యాహ వచనము, దీక్ష ధారణ, ఆఖండ దీప స్నపన, కలశ స్నపన, మండపారాధన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మధుమేహ రోగులకు వైద్య శిబిరం

తిరువూరు: జనవిజ్ఞాన వేదిక, జీబీఆర్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం తిరువూరులో మధుమేహ రోగులకు వైద్యశిబిరం నిర్వహిస్తామని జేవీవీ పట్టణ అధ్యక్షుడు పాపారావు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్లోని నాగార్జున స్కూల్ ఆవరణలో శిబిరం ప్రారంభమవుతుందన్నారు. రక్తపోటు, మధుమేహ పరీక్షలు చేసి రెండు నెలలకు సరిపడా మందులు అందజేస్తామని చెప్పారు.

వేసవిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



తిరువూరు: వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయం వృథా చేసుకోకుండా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ సూచించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో జేవీవీ తిరువూరు మండల కార్యవర్గ సమావేశం జరిగింది. గంగాధర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి స్పోకెన్ ఇంగ్లిష్, ఫన్నీ మ్యాథ్స్, సైన్స్ ప్రయోగాలు, ఇంద్రజాల ప్రదర్శన తదితర అంశాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 9 తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జేవీవీ సభ్యులు హరికృష్ణ, రాంప్రదీప్, సుదర్శన్, సుబానీ పాల్గొన్నారు.

ఐదేళ్ల పాలనలో మంచే చేశాను..

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



అనాసాగరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: నియోజకవర్గ ప్రజలకు నా ఐదేళ్ల పాలనలో మంచే చేశాను తప్ప.. స్వార్థ రాజకీయాల కోసం ఏ ఒక్కరికి అన్యాయం చేయలేదని శాసనసభ్యుడు, వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని 10, 20 వార్డుల పరిధిలోని వీఎం రంగా రోడ్డు, అనాసాగరం, తదితర ప్రాంతాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు.

30 ఏళ్లుగా చేయలేని పని చేసి చూపించాం..

గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నందిగామ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసి చూపించామని జగన్‌మోహనరావు పేర్కొన్నారు. ముఖ్యంగా అనాసాగరంలో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైన్‌లను నిర్మించి మురుగునీటి పారుదల సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైఎస్సార్ వీఎం రంగా ఓపెన్ జిమ్, నాడు–నేడు నిధులతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, వాటర్ రిజర్వాయర్, పైప్‌లైన్ ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. గడిచిన 30 ఏళ్లుగా నందిగామలో ఒకే పార్టీ అధికారంలో ఉంటుందని వారు ఎందుకు చేయలేకపోయారో ఆలోచించుకోవాలని సూచించారు.

అవకాశమిచ్చి.. అభివృద్ధికి సహకరించాలి..

రానున్న ఎన్నికలలో మరొమారు అవకాశమిచ్చి నందిగామ అభివృద్ధికి సహకరించాలని జగన్ మోహనరావు కోరారు. నవ నందిగామ సాకారం కావాలంటే అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు తనకు మద్దతు పలకాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వార్డు కన్వీనర్‌లు కోలేటి నాగరాణి, సుబ్బారావు, కర్రి రవీంద్రబాబు, సొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్, నాయకులు వడ్డెల్లి శ్రీనివాసరావు, వీరబాబు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, వీరబాబు, పుప్పాల సాయి, పరిశ మల్లికార్జునరావు, చాపల మల్లికార్జునరావు, షేక్ మున్నా, షేక్ ఫాతిమా, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల ఇంటింటి ప్రచారం



అనిగండ్లపాడులో వైఎస్సార్‌సీపీ ప్రచారంలో జ్యోతి, భాస్కరరావు తదితరులు

అనిగండ్లపాడు (పెనుగంచిప్రోలు): గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తోంది. విజయవాడ ఎంపీగా కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. శనివారం అనిగండ్లపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంగూరి ప్రసాద్, నాయకులు జాన్‌మియా, వూట్ల లక్ష్మయ్య, కోలా రామారావు, దోసపాటి దానయ్య, తదితరులు పాల్గొన్నారు. కొణకంచి గ్రామంలో సర్పంచ్ గోనెల దేవి, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ముచ్చింతాల గ్రామంలో సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకవరపు శ్రీనివాసరావు, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి వడ్డీకాసులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నాయకులు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఉదయభాను గెలుపు నల్లేరు మీద నడకే



పోలంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ రామలక్ష్మి తదితరులు

వత్సవాయి/పోలంపల్లి : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ మండలకేంద్రం వత్సవాయితోపాటు పోలంపల్లి, మంగొల్లు గ్రామాలలో శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ఉదయభాను చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, ఎంపీపీ కొలుసు రమాదేవిలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉదయభాను విజయం నల్లేరు మీద నడకేనన్నారు. మరలా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడడం, ముఖ్యమంత్రిగా రెండవసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణం చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వత్సవాయి, పోలంలిపల్లి సొసైటీ అధ్యక్షుడు రంగిశెట్టి ముత్తయ్య, కాటేపల్లి రవి, మండల పార్టీ అధ్యక్షుడు గాదెల రామారావు, వైఎస్ ఎంపీపీలు కాటేపల్లి రామలక్ష్మి, కొలికపోగు వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్యా సీతమ్మ, మాడుగుల లాజర్, అన్నెపాక ప్రణీత, సామినేని లక్ష్మీనారాయణ, అన్నెపాక నరసింహారావు, , మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాగం కోటయ్య, భూక్యా రాజానాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించాలి



వసంతకాలనీలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు సురేష్, పెదబాబు



స్టేషన్ రోడ్డులో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు రోజారమణి, మహిళలు

కంచికచర్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి రెండవసారి అధికారం చేపట్టేందుకు ప్రజలంతా ఆశీర్వదించాలని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ వేమా సురేష్‌బాబు అన్నారు. స్థానిక వసంతకాలనీ, ఫైర్ స్టేషన్ రోడ్డులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)లు గెలవాలని ఆకాంక్షిస్తూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందాలంటే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ప్రజలంతా ఆశీర్వదించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీసభ్యులు వేమా రోజారమణి, మాడుగుల మధుబాబు, గుగులోతు ఇందిర, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, అమర్లపూడి యోహాన్, దేవరకొండ గురవయ్య, దాదె బుచ్చిబాబు, పొన్నపల్లి శ్రీనివాసరావు, నారిశెట్టి శ్రీనివాసరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు(324) మేకల బాబు, యర్రంశెట్టి బాలయ్య, బడేటి మల్లి, గ్రంధి ఆదిత్య, మాడుగుల సామ్యేలు, శేషం మధుబాబు, ఆంజనేయులు, తంగిరాల సృజినీ కుమార్, ఓర్సు నరసింహారావు, బండారుపల్లి శబరి, ఎం పాండు, మంగినేని వెంకట్రామయ్య, గుగులోతు శివనాయక్, సూదుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.